క్లుప్తంగా

రైతులతో ఆర్డీవో సమావేశం



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమనాయక్

మంథని: జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూసేకరణ క్రమంలో మంథని మండలం పుట్టపాక గ్రామంలో మంగళవారం ఆర్డీవో హనుమ నాయక్ రైతులతో సమావేశమయ్యారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవార్డు విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనిల్, మాజీ సర్పంచ్ రొడ్డ మమత శ్రీనివాస్, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, ఆర్ఐ రాజిరెడ్డి ఉన్నారు.

ఈనెల 11లోగా వివరాలు సమర్పించాలి

పెద్దపల్లిరూరల్: జిల్లాలో రిజిస్టర్డ్ యువజన సంఘాలు, క్రీడా సంఘాలు తమ పూర్తి వివరాలను 11లోగా లెటర్ హెడ్‌లను కార్యాలయంలో సమర్పించాలని జిల్లా యువజనక్రీడా శాఖ అధికారి సురేశ్ కోరారు. యువజన సంఘాలు, క్రీడా సంఘాలకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగా సంబంధిత ఆధారాలతో తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



ఢిల్లీలో ధర్నా చేస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ మంగళవారం మాదిగశక్తి నాయకులు డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో తెలంగాణ భవన్‌లో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్, జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి, కోకన్వీనర్ ఈదునూరి ప్రేం ఉన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



మాట్లాడుతున్న సైబర్ క్రైం సీఐ

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైం నేరాల నియంత్రణపై సైబర్ క్రైం సీఐ మురళీకృష్ణ మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోయాయని, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ క్రైం బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ 1930 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత డాటా, ఓటీపీ నంబర్లు అడిగితే చెప్పొద్దన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఖాజా జహీర్ అహ్మద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాకబ్ సేవలు చిరస్మరణీయం



నివాళి అర్పిస్తున్న నాయకులు

గోదావరిఖని: కళాకారుడు కామ్రేడ్ జాకబ్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కొనియాడారు. మంగళవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జాకబ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజలకు, కార్మిక వర్గానికి, సింగరేణి సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, గోసిక మోహన్, సీనియర్ పాత్రికేయులు వంశీ, మాజిక్ రాజా పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకం వినియోగించుకోవాలి

జూలపల్లి: పేదల కోసం ప్రభుత్వం అమలు చేయనున్న గృహజ్యోతిని లబ్ధిదారులు వినియోగించుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ అశోక్ కోరారు. జూలపల్లిలో మంగళవారం మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఫిబ్రవరిలో కరెంటు బిల్లు తీసే వ్యక్తికి తమ కనెక్షన్‌కు సంబంధించిన రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, జిరాక్స్, ఫోన్ నంబర్ ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డుకు ఆధార్ లింక్ చేసి ఉండాలని, 200యూనిట్ల విద్యుత్‌కు లబ్ధి పొందాలన్నారు.

నేటి నుంచి ప్రత్యేక పారిశుధ్య పనులు

- 15వ తేదీ వరకు కార్యక్రమాల నిర్వహణ



చెత్తను ట్రాక్టర్‌లో పోస్తున్న పారిశుధ్య కార్మికులు

సుల్తానాబాద్: గ్రామ పంచాయతీలుగా పారిశుధ్య పనులు చేపట్టాలని మంత్రి సీతక్క ఇటీవల కలెక్టర్లకు ప్రత్యేక అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చాలనే ఉద్దేశంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి పనులతోపాటు పారిశుధ్యం, వేసవికాలంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. దీంతో పనులు చేపట్టేందుకు ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

7 నుంచి 15వ తేదీ వరకు..

జిల్లావ్యాప్తంగా 7 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తవడంతో వారి స్థానంలో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాల వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్లకు మంత్రి సూచించడంతో ప్రణాళిక రూపొందించారు. వీటిల్లో గ్రామ యువత, మహిళా స్వయం సహాయక సంఘాలతోపాటు స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయనున్నారు.

ఉత్తమ పంచాయతీల ఎంపిక..

జిల్లాలోని 266 గ్రామ పంచాయతీల్లో వారంపాటు చేపట్టే ఈ కార్యక్రమాల్లో తొలిరోజు ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి సమస్యలు గుర్తించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. రోజువారీగా కార్యాచరణ రూపొందించి వారంలో ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలన్న ప్రధాన లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల చివరిరోజు పండుగ వాతావరణంలో ముగింపు కార్యక్రమాలు చేపట్టేలా మంత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పనితీరు ఆధారంగా ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందించనున్నట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి



పనులు పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్: ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి ఆదేశించారు. పట్టణంలోని జెండా, మెయిన్‌రోడ్ ప్రాంతాల్లో మంగళవారం పారిశుధ్య పనులను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ప్రజలంతా పారిశుధ్య సిబ్బందికి సహకరించాలన్నారు. పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సాబీర్‌ఖాన్, సానిటరీ ఇన్స్‌పెక్టర్లు రామ్మోహన్‌రెడ్డి, పులిపాక రాజు, అనిల్‌తో పాటు కరుణాకర్ ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జ్యోతినగర్: దేశంలోని అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. మంగళవారం లేబర్ గేట్ రోడ్‌లో 16న దేశవ్యాప్తంగా చేపట్టనున్న కార్మికుల సమ్మెకు సంబంధించిన గ్రామీణ భారత్ బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడారు. సమ్మెలో కార్మివర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, రాఘవరెడ్డి, బుచ్చన్న, భూమయ్య, శ్రీనివాస్, రాజమల్లయ్య, నాగభూషణం, లక్ష్మణ్, రాజ్‌కుమార్, మల్లేశ్, శ్రీనివాస్, భాస్కర్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో జయశీల

ధర్మారం: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల అమలుపై గ్రామ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ 7వ తేదీ నుంచి 14 వరకు గ్రామపంచాయితీల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో ఉన్న సమస్యలపై సర్వే చేపట్టి నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాన్నారు. ఇందులో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్లాస్టిక్‌రహిత గ్రామాలు గా తీర్చిదిద్దడానికి కృషిచేయాలన్నారు. తహసీల్దార్ రజిత, డీటీ శంకరయ్య, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి సింగిల్‌విండో డైరెక్టర్



కండువా కప్పుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం: ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం సింగిల్‌విండో డైరెక్టర్ కొంకటి మల్లయ్య మంగళవారం కాటారంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ జెడ్పీటీసీ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఆధ్వర్యంలో మల్లయ్యకు కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఆయన వెంట సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ చిందం సదానందం ఉన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచుల సేవలు వెలకట్టలేనివి



సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కాల్వశ్రీరాంపూర్: గ్రామాభివృద్ధిలో సర్పంచుల సేవలు వెలకట్టలేనివని ఎంపీపీ నూనేటి సంపత్, తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి అన్నారు. ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న మండలంలోని చిన్నరాతుపల్లి సర్పంచు దాసరి నవలోకను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్, డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్‌కుమార్, కార్యదర్శులు మల్లీశ్వరి, శ్రీనివాస్, నాయకులు బోయిని తిరుపతి, ధనుంజయ, ఒల్లాల శ్రీనివాస్, నరేందర్, విష్ణు, పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్టీ లెవల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలి



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

కోల్‌సిటీ: రామగుండం పాత మున్సిపల్ కార్యాలయంలో నిలిచిన మల్టీ లెవల్ కమర్షియల్ కాంప్లెక్స్‌ను వెంటనే నిర్మించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆగిన నిర్మాణ పనులను సీపీఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ నేతృత్వంలో మంగళవారం రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ కాంప్లెక్స్ నిర్మాణానికి 2017లో సీఎంఏ గ్రాంట్ నిధులు రూ.8కోట్లు మంజూరయ్యాయని, కానీ పాలకులు, అధికారులు పర్యవేక్షణ చేపట్టకుండా పునాదులకే పరిమితం చేశారని ఆరోపించారు. 2021 జనవరిలో పనులు చేపడతామని ప్రస్తుత మేయర్ చెప్పినప్పటికీ, నాలుగేళ్లుదాటినా ఇప్పటి వరకు దీనిపై స్పందన లేదన్నారు. సీపీఐ ప్రజా సంఘాల నాయకులు తాళ్లపెల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, మాటేటి శంకర్, మార్కపురి సూర్య, ఆసాల నవీన్, శివ, కల్వల జగన్, జైపాల్‌రెడ్డి, రాజమ్మ, రేణుక, ఈశ్వర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వరిలో తెగుళ్ల పరిశీలన

కమాన్‌పూర్: మండలంలోని నాగారం, లింగాల గ్రామాల్లో వరి పంటలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్ పరిశీలించారు. ప్రస్తుతం వరిపంటలో మొగిపురుగుతో తెగుళ్లను పరిశీలించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సలహాలు సూచనలను రైతులకు వివరించారు. ఆయన వెంట ఏఈవో సురేశ్, రైతులు ఉన్నారు.

ఖమ్మంపల్లిలో వైద్యపరీక్షలు

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి జెడ్పీ పాఠశాలలో మంగళవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. విద్యార్థులకు ఆరోగ్యంపై, ఆహార నియమావళిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి, ఏఎన్ఎం నిర్మల పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొడదాం

కాల్వశ్రీరాంపూర్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొడదామని, 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్యంరావు మాట్లాడుతూ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కేంద్ర పభుత్వ వైఖరిని ఖండించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల నాయకులు దొడ్ల రాజబాబు, గట్టయ్య, చల్ల రాజయ్య, బొల్లి సమ్మయ్య, మహేశ్, రాజు, సంగని తిరుపతి, అంబాల లక్ష్మణ్, ఎండీ గౌసుద్దీన్, అంజయ్య, లక్ష్మణ్, లక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై సంతకాల సేకరణ



సంతకాల సేకరణలో నాయకులు, కార్మికులు

జ్యోతినగర్: కేంద్ర ప్రభుత్వం వైఫల్యాల చార్జిషీట్‌పై సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. మంగళవారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సమీపంలోని మార్కెట్ ఏరియాలో విధులు నిర్వహించే మున్సిపల్ కార్మికుల నుంచి సంతకాల సేకరణ చేపట్టినట్లు సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 16న జరగనున్న సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి, ఏరియా కమిటీ సభ్యులు రవీందర్, మున్సిపల్ యూనియన్ నాయకురాలు సునీత, రాణి, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయండి

కమాన్‌పూర్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కర్ర పత్రాలను ఆవిష్కరించారు. జ్యోతి, కృష్ణకుమారి, భాగ్య, జయసుధ, సరోజన, కుమార్, విశాలాక్షి, అమృత పాల్గొన్నారు.

కేంద్ర వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి



మాట్లాడుతున్న నాయకులు

రామగుండం: కేంద్రం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం అంతర్గాం మండల కేంద్రంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పలువురు మాట్లాడుతూ 16న జరిగే భారత్‌బంద్‌ను విజయంతం చేయాలని కోరారు. సమావేశంలో అఖిల భారత కార్మిక మజ్దూర్ సంఘ్ నాయకులు ఎల్.భీమయ్య, కొల్లూరి మల్లేశ్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకుడు పెండ్యాల రమేశ్, పీవైఎల్ జిల్లా నాయకుడు కట్ట తేజేశ్వర్, నామాల మహిపాల్ ఉన్నారు.

వ్యాధులపై అవగాహన ఉండాలి

కాల్వశ్రీరాంపూర్: విద్యార్థులు వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం కుష్ఠు లక్షణాలు, నియంత్రణ, చికిత్స తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శరీరంపై మొద్దుబారిన మచ్చలు, చర్మం స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ దేవిసింగ్, హెచ్ఈవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గోదావరిఖని: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలుపరచాలనే ఉద్దేశ్యంతో ఇచ్చిన మాట తప్పకుండా అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీలో రూ.10లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మరో రెండు హామీలను నెరవేర్చిందన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీలను కేబినెట్ ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు తిప్పారపు శ్రీనివాస్, బొంతల రాజేష్, పాతిపెల్లి రవి, పాతిపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, దాసరి సాంబమూర్తి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

వర్గీకరణపై కమిటీ వేయడం శుభ సూచకం

ధర్మారం: వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసన కమిటీ వేయడం శుభ సూచకమని మాదిగ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ సుంచు మల్లేశం అన్నారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో మాదిగ ఐక్య వేదిక ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాజకీయంగా విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందక ఆర్థికంగా ఎదగడం లేదన్నారు. మందకృష్ణ మాదిగ పోరాటానికి ఫలితం రానున్నదని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. నాయకులు చొప్పదండి మల్లేశం, పుల్లకోల్ల లింగమూర్తి, మహేందర్, రమేశ్, మధు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సెక్రెడ్ హార్ట్ విద్యార్థినికి ఉత్తమ డ్యాన్సర్ అవార్డు



అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

గోదావరిఖనిటౌన్: స్థానిక సెక్రెట్ హార్ట్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కుంట విద్యాలయ ఉత్తమ డ్యాన్సర్‌గా అవార్డు అందుకున్నారు. ఇటీవల గోదావరిఖనిలో దేవ కళాబృందం ఆధ్వర్యంలో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వహించిన నృత్య పోటీల్లో విద్యాలయ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీనికిగాను బాల నృత్య అవార్డును అందించి సత్కరించారు. ఎన్‌సీసీ, కరాటే, డ్యాన్స్‌లో ప్రతిభ కనబరుస్తున్న విద్యాలయను డ్యాన్స్ మాస్టర్ సర్వేష్, ఎన్‌సీసీ అధికారి జ్యోత్స్న, పాఠశాల కరస్పాండెంట్ లవ్‌లీ జాకబ్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, ప్రైమరీ ఇన్‌చార్జి ఇన్నమ్మ, విద్యార్థులు అభినందించారు.



పెద్దపల్లి కమాన్ వద్ద..



గోదావరిఖనిలో దిష్టిబొమ్మ దహనం

బాల్కసుమన్ దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని: సీఎం రేవంత్‌రెడ్డిని పరుష పదజాలంతో దూషించినందుకు నిరసనగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు.

పెద్దపల్లిరూరల్: సీఎం రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపర్చేలా వ్యవహరించిన మాజీ ఎంపీ బాల్కసుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దహనం చేశారు. పెద్దపల్లిలోని కమాన్ వద్ద బాల్క సుమన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పాలకుర్తి: బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఎలిగేడు: బాల్క సుమన్ పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు అడుగడుగునా ప్రతిఘటిస్తామని ఎలిగేడు నాయకులు అన్నారు.

గోదావరిఖనిటౌన్: ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు.

పాలకుర్తి: బసంత్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు.

ధర్మారం: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాల్కసుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ నాయకులు గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు.

సంక్షిప్త వార్తలు

బియ్యం అందజేత

ఓదెల: మండలంలోని గూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నంద కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే విజ్జన్న యువసేన వ్యవస్థాపకుడు 50కేజీల బియ్యం అందజేసినట్లు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తిట్ల రాము తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

ఓదెల: మండల కేంద్రంలోని మోడల్‌స్కూలు విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు చక్రధర్, సృజన మంగళవారం చేశారు. విద్యార్థులు రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మోడల్‌స్కూలు ప్రిన్సిపాల్ జావీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ప్రత్యేక సమావేశం

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పనులు గుర్తించి అంచనా విలువలు వేసి నిధులు కేటాయించనున్నట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ మోహన్‌రెడ్డి, ఎంపీవో శేషయ్య సూరి పాల్గొన్నారు.

పరామర్శ

సుల్తానాబాద్: పూసాల మాజీ సర్పంచ్ మాటేటి గట్టయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు పరామర్శించారు. మంగళవారం పట్టణంలోని స్వప్నకాలనీలో వారి గృహం వద్ద గట్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖనిటౌన్: హైదరాబాద్‌లో జరిగిన డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాలుగో జాతీయ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం, టీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆటో బతుకులు సీరియల్ పోస్టర్ ఆవిష్కరించరు. కార్యక్రమంలో హీరోగా నటించిన మంద రవికుమార్, ఇంజం సాంబశివరావు, దార మధు, మాతంగి లక్ష్మణ్, మాతంగి శివ పాల్గొన్నారు.

9న బహిరంగ వేలం

ఓదెల: మల్లికార్జునస్వామి దేవస్థానంలో 9న శుక్రవారం ఉదయం 10గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సదయ్య తెలిపారు. టెంకాయలు, గుమ్మడికాయలు, కిరాణం, పూజాసామగ్రి, పేలాలు పుట్నాలు, వంటచెరుకు, వాహనాల పార్కింగ్, కూల్‌డ్రింక్స్, పూలదండలు అమ్ముకోవడానికి, టెంకాయ ముక్కలు పోగు చేసుకోవడనికి వేలం నిర్వహించనున్నట్లు ఈవో పేర్కొన్నారు. టెండర్ దరఖాస్తు ఫారం శుక్రవారం ఉదయం 10గంటల వరకు రూ.500 చెల్లించి కార్యాలయంలో పొందాలని ఈవో పేర్కొన్నారు. కాలపరిమితి ఏడాది కాలం ఉంటుందన్నారు.

దళితబంధును కొనసాగించండి



మాట్లాడుతున్న నాయకులు

మంథని: అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన దళితబంధు పథకాన్ని కొనసాగించాలని దళితబంధు సాధన సమితి డిమాండ్ చేసింది. మంగళవారం మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో నాయకులు మాట్లాడారు. దళితుల అభ్యున్నతికి గత ప్రభుత్వం తీసుకొచ్చిన దళితబంధును ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. నియోజకవర్గానికి 1100 చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయగా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సైతం సమర్పించినట్లు తెలిపారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొనగంటి రాజనర్స్, డివిజన్ కోశాధికారి గద్దల శంకర్, నాయకులు తిరుపతి, రాజబాపు, గడిపెల్లి శ్రీనివాస్, దాసరి రామస్వామి, ఎరుకల శేఖర్, శ్రావణ్ ఉన్నారు.